RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006 9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 361 పేజీలు - 05 వెల - 04/- మంగళవారం17 సెప్టెంబర్ 2024

# మీవి తిరోగమన నిర్ణయాలు...

## మళ్లీ మొదటికే తీసుకెళుతున్నారు: జగన్

**చంద్రబాబు, లోకేశ్ లపై జగన్ విమర్శనాస్త్రాలు**

**విద్యాసంస్కరణలను తుంగలో తొక్కుతున్నారని విమర్శలు**

**ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్నారంటూ ట్వీట్**



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 16:వైసీపీ అధ్యక్షుడు జగన్ తాజాగా సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ లపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రభుత్వ స్కూళ్లలో సీబీఎస్ఈ విధానం రద్దుతో మీరు మరోసారి పేదల వ్యతిరేకి అని నిరూపించుకున్నారని చంద్రబాబుపై ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రిగా మీరు, విద్యాశాఖ మంత్రిగా మీ కుమారుడు తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వ స్కూళ్లను మళ్లీ మొదటికే తీసుకెళుతున్నారని విమర్శించారు. మీ ఇళ్లలో పిల్లలకు అత్యుత్తమ చదువులు అందించాలనుకుంటారు కానీ, ప్రభుత్వ స్కూళ్లలో చదివే పిల్లల విషయంలో వివక్ష ఎందుకని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా మీ 14 ఏళ్ల కాలంలో చేయలేని పనులన్నీ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిందని జగన్ పేర్కొన్నారు. నాడు-నేడు, ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్ఈ, ఐబీ, టోఫెల్, సబ్జెక్ట్ టీచర్ల కాన్సెప్ట్, 6వ తరగతి నుంచి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లు, విద్యాకానుక, రోజుకొక మెనూతో గోరుముద్ద... ఇలా వైసీపీ ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువచ్చిందని వివరించారు.కానీ, కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పథకాలను ఒక్కొక్కటిగా తొలగిస్తున్నారని జగన్ ఆరోపించారు. మీ పార్టీ నేతలకు చెందిన ప్రైవేటు స్కూళ్లు బాగుండాలి, ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయిపోవాలి... ఇదేగా మీ ఉద్దేశం! అంటూ విమర్శించారు. నాడు మీరు విపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియంను వ్యతిరేకిస్తూ మీరు, ఈనాడు న్యాయస్థానాలకు వెళ్లి అడ్డుకున్న తీరును ప్రజలు ఇంకా మర్చిపోలేదు అని పేర్కొన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివే పిల్లలను, ఆ స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులను తక్కువగా చూసే మీ మనస్తత్వాన్ని మార్చుకోండి చంద్రబాబు గారూ అంటూ జగన్ ట్వీట్ చేశారు.



# క్లీన్ ఎనర్జీ కోసం గ్లోబల్ యూనివర్సిటీ

**గుజరాత్ లోని గాంధీనగర్ లో రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ -2024లో సిఎం చంద్రబాబు నాయుడు.**



- -మూడు రోజుల పాటు జరిగే సదస్సును ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ.
- -రెన్యువబుల్ ఎనర్జీ సెక్టార్ పై రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలపై సమ్మిట్ లో సిఎం చంద్రబాబు ప్రజెంటేషన్.
- -ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024ను తీసుకువస్తున్నామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.
- -2030 నాటికి ఏపీ లో 72.60 జి డబ్ల్యు పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి లక్ష్యం..
- -గ్రీన్ ఎనర్జీ విప్లవం రాబోతోంది....గ్రీన్ ఎనర్జీ విప్లవానికి భారతదేశం నాయకత్వం వహించాలి.

ఆంధ్ర ప్రగతి గాంధీనగర్ సెప్టెంబర్ 16: గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన 4వ గ్లోబల్ రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రెన్యువబుల్ ఎనర్జీ సెక్టార్ పై రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు, పెట్టుబడులకు ఆహ్వానంపై సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకువచ్చే నూతన విధానాల గురించి పారిశ్రామిక వేత్తలకు వివరించారు. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో ఏపీలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. ఈ సమ్మిట్ లో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...."2030 నాటికి 72.60 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉంది. అదే సంవత్సరం నాటికి మన దేశం 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి సాధిస్తుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడం వల్ల ఉద్యోగ, ఉపాధి కల్పన, తక్కువ ధరకే విద్యుత్ అందుబాటులోకి రావడం, పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తుంది. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ అండ్ గ్రీన్ హైడ్రోజన్‌లో రాష్ట్రం విస్తారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్‌తో పాటు పన్ను మినహాయింపులు, రాయితీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సులభమైన నిబంధనలతో ఏపీ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంది. ఈ అనుకూల వాతావరణాన్ని ప్రపంచస్థాయి పెట్టుబడిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను" అని ముఖ్యమంత్రి అన్నారు. "పునరుత్పాదక ఇంధనంలో ప్రపంచ అత్యుత్తమ పద్ధతులను అవలంబించడం, ఆర్ అండ్ డి, సాంకేతికతను వినియోగించుకోవడం, నాలెడ్జ్ ను షేర్ చేసుకోవడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి క్లీన్ ఎనర్జీ, సర్క్యులర్ ఎకానమీ కోసం గ్లోబల్ యూనివర్సిటీని రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్నాం. రాష్ట్రంలో 40 జి డబ్ల్యు సౌరశక్తి, 20 జి డబ్ల్యు పవన శక్తి, 12 జి డబ్ల్యు పంప్డ్ స్టోరేజ్, 25 జి డబ్ల్యు బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్, 1

మిగతా 2లో

## రివర్స్ టెండర్ జీవో 67ను రద్దు చేసిన ఏపీ ప్రభుత్వం.!



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 16: వైకాపా ప్రభుత్వ పాలనలో అమల్లోకి తెచ్చిన రివర్స్ టెండరింగ్ విధానం రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వం జారీ చేసిన రివర్స్ టెండర్ జీవో నంబరు 67ను రద్దు చేస్తున్నట్లుగా పేర్కొంటూ ఉత్తర్వులు ఇచ్చింది. 2019లో జగన్ ప్రభుత్వం తెచ్చిన రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. రివర్స్ టెండరింగ్ స్థానంలో పాత సంప్రదాయ టెండరింగ్ విధానం అమల్లోకి తెస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అన్ని ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ పనులకు ఇక నుంచి పాత టెండర్ విధానాన్ని అనుసరించాలని జీవోలో స్పష్టం చేసింది.

## సజ్జలలో "జెత్వాని" అరెస్ట్ టెన్షన్..!



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 16: అండగా వున్న అధికారం పోయింది.. చేసిన దుర్మాగపు పనులు ఒక్కొక్కటి బయట పడుతున్నాయి. అయ్యో పాపం అనే వాళ్ళు కరువైయ్యారు. అధికారం తో విర్రవీగి, నోటికొచ్చినట్లు ప్రముఖులపై విమర్శలు, ఆరోపణలు, వ్యంగ్య సెటైర్ లు చేసిన మాజీ సలహా దారుడు సజ్జల రామకృష్ణా రెడ్డి పాపం పండింది.. అప్పట్లో చేసిన దుర్మార్గపు పనులుకు, ప్రస్తుతం మూల్యం చెల్లించుకోబోతున్నారు. ముగ్గురు పోలీస్ అధికారులును ప్రభుత్వం సస్పెండ్ చేయటం, క్రింద స్థాయి పోలీస్ అధికారులు అప్రూవర్ లు గా మారటం తో, ఒకప్పుడు వైసిపి ప్రభుత్వం లో అధికారం చాలాయించి, ప్రస్తుతం మౌనం గా ఎక్కడో దాగియున్న, మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణా రెడ్డి అలియాస్ సజ్జల గారు, టెన్షన్ గురవుతున్నారట. కాదాంబరి జెత్వాని గారిని, మాసికం గా, ఇబ్బందులు పెడుతున్నప్పుడు, సజ్జల కూడా అక్కడే వున్నారని, ఆయన ప్రమేయం కూడా ఉందని ప్రచారం జరుగుతోంది.పోలీస్ అధికారుల లో ఎవరెవ్వరు ఎక్కువుగా, జెత్వాని ని ఇబ్బందులు పెట్టారో అనే విషయం, కొంత వరకు బయట పడినా, ఇంకా అసలు నిందితులు వివరాలు బయట పడబోతున్నాయని, విశ్వసనీయ వర్గాల సమాచారం.అప్రూవర్ లు గా మారిన, క్రింద స్థాయి అధికారులు, ఎవరెవ్వరు, ఏమేమి చేసారో.. అసలు సూత్రదారులు, పూర్తి స్థాయి పాత్రదారుల వివరాలు పది రోజులలోపే బయట పడతాయని పోలీస్ అధికారులు ఆఫ్ ధి రికార్డ్ గా చెబుతున్నారు..!!




## పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రపంచ రికార్డ్.!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 16:రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహణకు ప్రపంచ రికార్డ్ దక్కింది.వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ లో ఆగస్టు 23వ తేదీన నిర్వహించిన గ్రామ సభలను గుర్తించింది. ఇందుకు సంబంధించిన రికార్డ్ పత్రాన్ని, మెడల్ ను సోమవారం ఉదయం హైదరాబాద్ లోని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నివాసంలో వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ అందచేశారు.ఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తున్నట్లు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధి తెలిపారు.




2లో

## ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా సీట్ల జాబితా విడుదల.!

- -మొదటి విడతలో కౌన్సిలింగ్‌లో 3612 సీట్లు అందులో 3507 భర్తీ చేశారు.
- -సీట్లు పొందిన వారు ఈనెల 19 మధ్యాహ్నం 3 గంటల్లోగా కళాశాలల్లో చేరాలి: అధికారులు

## యూనివర్సిటీ వీసీల నోటిఫికేషన్

**: మంత్రి నారా లోకేశ్**



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 16: రాజకీయాలకు అతీతంగా విద్యారంగ నిపుణులను వీసీలుగా నియమించేందుకు నోటిఫికేషన్ ఇచ్చామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు ప్రాధాన్యత ఇచ్చి, ర్యాంకింగ్స్ మెరుగుపర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఏపీలోని వర్సిటీలను అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దాలనే సంకల్పం కలిగిన ప్రొఫెసర్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ వివరించారు. దరఖాస్తులకు ఈ నెల 28న తుదిగడువు అని వెల్లడించారు. గత ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చారని లోకేశ్ విమర్శించారు. గత ఐదేళ్లు వర్సిటీలు రాజకీయ కార్యకలాపాలకు వేదిక అయ్యాయని మండిపడ్డారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వ పాలనలో యూనివర్సిటీలను ప్రక్షాళన చేస్తున్నామని తెలిపారు.

# వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ ఆలోచన విధానాన్ని విరవించుకోవాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాలటౌన్ సెప్టెంబర్ 16: సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు 16 వ వార్డు కౌన్సిలర్ పి సుంకయ్య మాట్లాడుతూ..
రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటు గుప్పెట్లోకి తీసుకెళ్లే ఆలోచన కనిపిస్తున్నాయి గుజరాత్ తరహా బిజెపి ప్రభుత్వం ప్రవేటు భాగస్వామ్యం విధానానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది దీనిపై వైద్య విద్యార్థులు కలవరం చెందుతున్నారు ఇదే జరుగుతే మొత్తం రిజర్వేషన్ల వ్యవస్థకు తూట్లు పడే ప్రమాదం ఉంది వైద్య విద్య పూర్తిగా ప్రైవేటుపరంగా మారుతుంది ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేటు గుప్పెట్లోకి వెళ్లి సామాన్యులకు వైద్యం దూరమవుతుంది 2015 లోను అప్పటి చంద్రబాబు ప్రభుత్వం చిత్తూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య కళాశాలను అపోలో వైద్య కళాశాల కట్టబెడుతూ ప్రత్యేక ఉత్తర్వులు తీసుకొచ్చింది దానికి 37 సంవత్సరాలపాటు లీజుకు ఇవ్వడం పైన నిరసనలు వెలువేత్తాయి గుజరాత్ లో మొత్తం 37 వైద్య కళాశాల ఉండగా అందులో ఆరు ప్రభుత్వ వైద్య కళాశాల ఉన్నాయి. చంద్రబాబు ప్రభుత్వం గుజరాత్ బిజెపి ప్రభుత్వం మాదిరిగావిధానాలపై మొక్క చూపుతున్నట్లు తెలుస్తుంది గత వైసిపి ప్రభుత్వంలో తీసుకువచ్చిన ఐదు నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలో మిగిలిన ప్రభుత్వ వైద్య కళాశాల కలిపి మొత్తము పి పి పి విధానం లోకి వెళ్లి పోయి ఉన్నాయి గత వైసిపి ప్రభుత్వం ఐదు కొత్త వైద్య కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ విధానంతో వైద్య శిక్షణ వికటించింది దీంతో లక్షలాది రూపాయలు వెచ్చించి నేటి శిక్షణ తీసుకున్న ప్రతిభ విద్యార్థుల ఆశలు ఆవిరయ్యాయి. ఈ విధానాన్ని రద్దు చేస్తామని ఎన్నికలహామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రైవేట్ పరం చేయాలని ఆలోచనకు తెరతీయడంపై విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు సామాన్యులు ఎంబిబిఎస్ చదువుకుదూరం అవుతారు కార్పొరేట్ శక్తుల పిల్లల మాత్రమే ఎంబిబిఎస్ చదువుతారు తప్ప సామాన్యులు చదవలేరు అనివారు ఆవేద వ్యక్తం చేశారు750 వైద్య సీట్లకు కొర్రిజాతీయ వైద్య మండలి ఎన్ ఎం సి అనుమతులు ఇచ్చిన కొత్త వైద్య కళాశాలలో సీట్లు భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గడంతో విద్యార్థులకు నష్టం వాటిల్లింది ఈ విద్యాసంవత్సరానికి గాను 750 సీట్లు కొర్రె పడింది అనుమతులు ఇచ్చినప్పటికీ కళాశాలలో మౌలిక వసతులు కల్పించలేమంటూ ఎన్ఎంసికి రాష్ట్ర ప్రభుత్వం లేఖలు రాయడంపై సర్వత్ర విమర్శలు వచ్చాయి గత వైసిపి ప్రభుత్వం 8480 కోట్లతో 17 వైద్య కళాశాల నిర్మాణ లకు ప్రతిపాదించింది 2023-24 సంవత్సరాల్లో 5 వైద్య కళాశాలలో తరగతులు ప్రారంభమై 750 ఎంబిబిఎస్ సీట్లు



ఎంబీబీఎస్ సీట్లు అదనంగా రాష్ట్రానికి వచ్చాయి. ఈ దిశగా నిర్దేశించు కున్న ప్రణాళిక ప్రకారం ప్రస్తుత ప్రభుత్వం ముందుకు వెళితే మరో అయిదు వైద్య కళాశాలలో మదనపల్లె పులివెందుల ఆదోని మార్కాపురం పాడేరులో మరో 750 సీట్లు అందుబాటులోకి వచ్చేవి కానీ ఇప్పుడు పాడేరు వైద్య కళాశాలలో 50 సీట్లకే పరిమితం చేశారు. పులివెందుల వైద్య కళాశాలకు ఎన్ఎంసి 50 సీట్లు మంజూరు చేస్తే మౌలిక సౌకర్యాలు లేవనే సాకుతో వెనక్కి చేసి ప్రభుత్వం లేఖ రాయడాన్ని ఆనాడు మేధావులు విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని వ్యతిరేకించాయి ప్రభుత్వ హయాంలో ఆర్భాటంగా వైద్య కళాశాలలో ఏర్పాటు చేసినప్పటికీ అక్కడ మౌలిక సదుపాయాలను కల్పించలేదు బోధన సిబ్బందిని నియమించలేదు వేలాదిమంది విద్యార్థులు నీట్ కోచింగ్ కోసం లక్షలాది రూపాయలు ఫీజు చెల్లించి సమయాన్ని వెచ్చించి ర్యాంకులు సాధిస్తున్నారు రాష్ట్రములో సరిపడా సీట్లు లేకపోవడంతో మన విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు విదేశాలకు వైద్య విద్య అభ్యసించడానికి తరలిపోతున్నారు. ఈ సమయంలో నూతనంగా ఏర్పడిన వైద్య కళాశాలలో అందుబాటులోకి వచ్చిన సీట్లు మొత్తం భర్తీ చేస్తే రాష్ట్రంలో విద్యార్థు లకు ఉపయోగకరంగా ఉంటుంది ఇతర ప్రాంతాలకు విదేశాలకు వెళ్లే పరిస్థితి ఉండబోదు అని వారన్నారు.తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారంలో మేము అధికారంలోకి వస్తే అన్ని విధాలుగా అందరికీ కనుకూలంగా ఉండే కళాశాలలను ఏర్పాటు చేస్తాం రాష్ట్రంలోని ఉన్నంత విద్యని అందిస్తామని రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి లేక ఉన్నంత స్థాయి చదువులు చదవాలంటే ఇతర దేశాలకు వెళ్లాల్సిన వచ్చిందని చంద్రబాబు నాయుడు అన్నారుఇతర దేశాలకి ఉపాధి కోసం చదువు కోసం వెళ్ళిన వాళ్ళు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కావాలి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్య వైద్యం ఎక్కువ ప్రధాన్యత ఇస్తారని ఇతర దేశంలో ఉన్న ఓటర్లు వేలు ఖర్చు పెట్టుకుని చంద్రబాబునాయుడు గెలిపించాలని రైలు బస్సులు విమానాల ద్వారా ఇబ్బందులు పడుతూ ఎప్పుడు రానంత ఓటర్సు ఇతర దేశాల నుంచి చంద్రబాబు నాయుడు గెలిపించుకోవాలని వచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ ఆలోచన విధానాన్ని మానుకోవాలని సిపిఐ పార్టీగా విజ్ఞప్తి చేస్తున్నాం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బి నారాయణ సిపిఐ మండల సహాయ కార్యదర్శి వరదరాజులు పాల్గొన్నారు.

# క్లీన్ ఎనర్జీ కోసం గ్లోబల్ యూనివర్సిటీ

ఎంపీటీఏ గ్రీన్ హైడ్రోజన్ , డెరివేటివ్స్, 2500 కాల్బడ్ బయో ఫ్యూయల్స్‌తో పునరుత్పాదక ఇంధన సామర్థ్య లక్ష్యాలను రాష్ట్రం నిర్దేశించుకుంది. ఎలక్ట్రిక్ వాహనాల కోసం 500 పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఏపీలో ఇప్పటి వరకు 4335.28 మెగావాట్ల సోలార్, 4083.57 మెగావాట్ల పవన విద్యుత్, 443 మెగావాట్ల బయో ఎనర్జీ, 36 మెగావాట్ల వేస్ట్ టు ఎనర్జీ ఉత్పత్తి ఉంది. అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లో దాదాపు 4,000 మెగావాట్ల సోలార్ పవర్ పార్కులను ఏర్పాటు చేశాం. ప్రకాశం జిల్లా, శ్రీ సత్యసాయి జిల్లాలో మరో 2,700 మెగావాట్ల సోలార్ సామర్థ్యం పార్కులు రానున్నాయి" అని సీఎం తెలిపారు."ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ఏపీలో 10 లక్షల ఇళ్లలో రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి ని లక్ష్యంగా పెట్టుకున్నాం. అలాగే ప్రభుత్వ భవనాలను కూడా సోలార్ విద్యుత్ కేంద్రాలుగా మారుస్తాం. గతంలో పీపీపీ విధానం అమలు చేశాం. ఇప్పుడు పీ4 విధానాన్ని పరిచయం చేస్తున్నాను. పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్. పునరుత్పాదక శక్తిలో ప్రజలను భాగస్వాములుగా చేర్చాలని నేను కోరుకుంటున్నాను. రాష్ట్రంలో కొత్తగా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024ను తీసుకువస్తాం. ఈ పాలసీ ముసాయిదా కింద ప్రతిపాదించబడిన ప్రోత్సాహకాలను వివరిస్తూ, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది" అని ముఖ్యమంత్రి అన్నారు.'ప్రభుత్వం పవన విద్యుత్ ప్రాజెక్టులు, టర్బైన్ తయారీదారుల అభివృద్ధికి కీలకమైన ప్రోత్సాహకాలను అందిస్తుంది. ఆర్‌ఈ పరికరాల తయారీకి, ఆర్‌ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల అభివృద్ధిని ప్రోత్సహించడానికి ట్రాన్స్‌మిషన్, వీలింగ్ ఛార్జీలను మాఫీ చేస్తుంది. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి వాటికి వడ్డీ రాయితీలను అందిస్తుంది. ఆర్‌ఈ పరికరాల తయారీదారులకు ఉత్పత్తి ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. తదుపరి విప్లవం గ్రీన్ ఎనర్జీ విప్లవం. దీన్ని భారత దేశం అందిపుచ్చుకోవాలి" అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. అనంతపురంలో సోలార్ పార్కుల ఏర్పాటుకు గాను ఆంధ్రప్రదేశ్ తరపున ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ కె.విజయానంద్ కేంద్ర మంత్రి ప్రల్హాద్ జోషి నుండి అవార్డును అందుకున్నారు. ఈ సదస్సులో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇతర ఇంధన శాఖ అధికారులు పాల్గొన్నారు. సదస్సుకు వచ్చిన జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి బృందం ప్రత్యేకంగా సమావేశమైంది. రెన్యువబుల్ ఎనర్జీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు పారిశ్రామిక వేత్తలకు వివరించి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

## అక్టోబర్ 3 నుంచి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

### -ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి.



ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 16: మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరీ అమ్మవారికి అక్టోబర్ 3 వ తేదీ నుండి 12 వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈవో ఎన్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై దేవస్థానం కార్యాలయంలో ఏఈఓ లు, ఇన్స్పెక్టర్లు, వేదపండితులు, ప్రధానార్చకులు,ఉపప్రధానార్చకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈవో మాట్లాడుతూ..ఉత్సవాల్లో అలంకారాలు,పూజలు, యాగాలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు.భక్తులు 13 వేలు రూపాయల చెల్లించి, ఒక్క రోజు ఉదయం నుంచి రాత్రి వరకు నిర్వహించే పూజల్లో పూర్తిగా అన్నింట్లో పాల్గొనవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు వై.మధు. ఓ వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి,వేదపండితులు రవిశంకర అవధాని, ప్రధానార్చకులు అర్జునశర్మ,ఉప ప్రధానార్చకులు జనార్ధన శర్మలు పాల్గొన్నారు.

## దోమల కుట్టకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలి.



ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 16: దోమలు కుడితే సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని మహానంది విశ్రాంత తహసిల్దార్ జనార్దన్ శెట్టి పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం అబ్బీపురం గ్రామంలోని చెంచు కాలనీలో లయన్స్ క్లబ్, హర్ సెల్ఫ్ సొసైటీ, నాబార్డ్ సంస్థ వారి ఆధ్వర్యంలో గిరిజనులకు 40 దుప్పట్లు, దోమతెరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత తహసిల్దార్ జనార్ధన్ శెట్టి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు, విశ్రాంత డాక్టర్ రాజశేఖర్ హాజర్రై, గిరిజనులకు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మధు మాట్లాడుతూ..దోమ తెరలను ప్రతి ఒక్కరు వాడుకోవాలని, వ్యాధుల నుండి డెంగ్యూ మలేరియా చికెన్ గునియా వంటి వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాబార్డ్ ఆఫీసర్ సుబ్బారెడ్డి, ఎఫ్ పి ఓ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ ఎంపిటిసి దస్తగిరి, హరి ప్రసాద్ రెడ్డి, వెంకట్రాముడు, నాగేశ్వర్ రెడ్డి, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా సీట్ల జాబితా విడుదల.!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 16:
రాష్ట్రంలోని 35 వైద్య కళాశాలల్లో 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా సీట్లను కేటాయించారు. ఇందుకు సంబంధించిన జాబితాను విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆదివారం విడుదల చేసింది. అన్ని కళాశాలల్లో కలిపి మొత్తం 3879 సీట్లు ఉన్నాయి. వీటిలో 267 సీట్లు ప్రత్యేక కేటగిరీ కోటాకు సంబంధించినవి. ఆయా విభాగాల నుంచి ప్రాధాన్యత క్రమం వచ్చాక ఈ సీట్లను కేటాయిస్తారు.ఇవి కాకుండా మిగిలిన 3612 సీట్లను మొదటి విడతలో భాగంగా కౌన్సిలింగ్?లో ఉంచారు. వీటిలో 3507 సీట్లను భర్తీ చేస్తూ కళాశాలల వారీగా విద్యార్థులకు కేటాయిస్తూ జాబితాను విడుదల చేశారు. మిగిలిన 105 సీట్లలో 102 మైనార్టీ కేటగిరీ, 3 స్కౌట్స్ అండ్ గైడ్స్ కోటాకు సంబంధించినవి ఉన్నాయి. రెండో దశ కౌన్సిలింగ్?లో భాగంగా ప్రత్యేక, మైనార్టీ, స్కౌట్స్ కేటగిరీకి సంబంధించిన సీట్లను భర్తీ చేయనున్నారు. మొదటి విడతలో సీట్లు పొందిన 3507మంది విద్యార్థులు ఈనెల 19 మధ్యాహ్నం 3గంటల్లోగా వారికి కేటాయించిన కళాశాలలకు వెళ్లి చేరాలని అధికారులు తెలిపారు. వారికి అక్టోబర్ 1 నుంచి ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

## జగన్ కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన మంత్రి నారా లోకేష్.!



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 16: ఏం చదివావో తెలియదు..ఎక్కడ చదివావో అస్సలు తెలియదు..నువ్వు విద్య శాఖ గురించి లెక్చర్ ఇవ్వడం వింతగా ఉంది ఫేకు జగన్! కనీస అవగాహన లేకుండా రాత్రి ఆత్మలతో మాట్లాడి ఉదయం మీరు తీసుకున్న నిర్ణయం 1000 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పాలిట శాపంగా మారింది. సిబిఎస్ఈ విధానంలో పరీక్షలు రాయడానికి అవసరమైన సామర్థ్య పెంపు, ఉపాధ్యాయులకు ఎటువంటి శిక్షణ ఇవ్వకుండానే పరీక్షా విధానం మార్చడం వలన పదో తరగతి చదువుతున్న 75 వేల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఆత్మలతో కాకుండా నిపుణులతో చర్చించి వచ్చే విద్య సంవత్సరం 6వ తరగతి నుండే పరీక్షా విధానంలో మెల్లగా మార్పులు తీసుకొచ్చి సిబిఎస్ఈ లో పరీక్షలు రాసేందుకు సిద్ధం చేస్తాం. గుడ్లు, చిక్కి, ఆఖరికి ఆయమ్మల జీతాలు కూడా బకాయి పెట్టి పోయిన కంసమామ అయిన మీరు ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చాను అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. అన్నట్టు మీరు అంత ఉద్ధరిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గినట్టో సెలవివ్వండి.

## జానీ మాస్టర్ పై జనసేన వేటు.!

### -జానీ మాస్టర్‌పై లైంగిక ఆరోపణలు.



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 16: ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై రాయదుర్గం పోలీస్?స్టేషన్‌లో కేసు నమోదైంది. జానీ మాస్టర్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, అత్యాచారం చేశాడంటూ ఓ లేడీ డ్యాన్సర్ రెండు రోజుల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేసింది. రాయదుర్గం పోలీసులు జీరో ఎఫ్?ఐఆర్ నమోదు చేసి, కేసును నార్సింగి పీఎస్‌కు బదిలీ చేశారు. ఈ ఘటనపై నార్సింగి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నార్సింగి పీఎస్‌లో 372(2) (%చీ%), 506, 323 ఐపీసీ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. 2017లో సొంత ఊరి నుంచి హైదరబాద్?కు వచ్చానని, ఓ రియాలిటి షోలో కంటెస్టెంట్?గా సెలక్ట్ అయ్యానని బాధితురాలు తెలిపింది. అదే సమయంలో జానీ మాస్టర్ పరిచయం అయ్యారని వివరించింది. తన టీమ్?లో అసిస్టెంట్ కొరియోగ్రాఫర్?గా ఉండాలని జానీ మాస్టర్ కోరాడని ఫిర్యాదులో తెలిపింది. ఓ ప్రాజెక్ట్ కోసం ముంబయి వెళ్లిన సమయంలో, టికెట్లు లేని సమయంలో తన తల్లి తనతో రాలేదని తెలిపింది. గత నెల 28న అనుమానాస్పద పార్సిల్ తన ఇంటి ముందు ఉందని, దానిపై ఇదే తన చివరి షూటింగ్ అని రాసి ఉందని బాధితురాలు ఆందోళన వ్యక్తం చేసింది. తనకు అవకాశాలు లేకుండా చేయడమే కాకుండా జానీ మాస్టర్ నుంచి ప్రాణ హానీ ఉందని ఫిర్యాదులో పేర్కొంది. కాగా ఈ కేసులో నార్సింగి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.జానీ మాస్టర్‌పై లైంగిక ఆరోపణల నేపథ్యంలో చర్యలకు జనసేన పార్టీ ఉపక్రమించింది. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని జానీ మాస్టర్?ను ఆదేశిస్తూ ప్రకటన విడుదల చేసింది.

## మంత్రి ఫరూక్ కి 75,000 చెక్కును అందజేసిన నంద్యాల పెట్రోల్ బంక్ అసోసియేషన్ ప్రతినిధులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్16: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారికి నంద్యాల పెట్రోల్ బంక్స్ అసోసియేషన్ అధ్యక్షులు వాకా శివశంకర్ యాదవ్ ఆధ్వర్యంలో 75,000 చెక్కును విజయవాడ వరద బాధితుల సహాయార్థం మంత్రి ఫరూక్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వరదలు రావడం చాలా బాధాకరమైన విషయమని , చాలామంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని వారికోసం మా వంతు సహాయార్థం ఈ అమౌంట్ ని సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేస్తున్నామని తెలియజేశారు. అనంతరం మంత్రి ఫరూక్ వారిని అభినందించడం జరిగింది. అందరూ ఇలా ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు వరద బాధితులకు అందించాలని పిలుపునివ్వడం జరిగింది . ఈ పెట్రోల్ బంక్స్ శంకర్ యాదవ్ 25000 , ప్రసాద్ ట్రేడింగ్స్ 10000 , పరమేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ 10000 , బీపీసీ రమేష్ 5000 , చక్ర ఫిలిం 5000 ఇతరులు 20000 మొత్తం 75 వేల రూపాయల చెక్కులను మంత్రి ఫరూక్ అందజేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం17 సెప్టెంబర్ 2024

# మలేరియాను కనుగొన్న శాస్త్రవేత్త సర్ రోనాల్డ్ రాస్ సేవలు చిరస్మరణీయం

### -సామాజిక వేత్త డోన్ పి. మహమ్మద్ రఫి.

ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 16: సెప్టెంబర్ 16 న మలేరియాను కనుగొన్న శాస్త్రవేత్త సర్ రోనాల్డ్ రాస్ వర్ధంతి సందర్భంగా మరియు సెప్టెంబర్ 16న అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా డోన్ పట్టణంలో ప్రభుత్వ వైద్యశాల నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో డోన్ ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ శశి కుమార్ అధ్యక్షతన మలేరియాను కనుగొన్న శాస్త్రవేత్త సర్ రోనాల్డ్ రాస్ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా డోన్ ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ శశి కుమార్, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని డోన్ ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ శశి కుమార్ ,సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.



### వాతావరణ కాలుష్యాన్ని నివారించి - ఓజోన్ పొరను రక్షించే భాద్యత ప్రతి ఒక్కరిది.

**డోన్ ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ శశి కుమార్ సామాజిక వేత్త డోన్ పి. మహమ్మద్ రఫి**

శాస్త్రవేత్తలు చేసిన అధ్యయనాల ప్రకారం ఓజోన్ పొర క్షీణతకు కారణం మానవ కార్యకలాపాల వల్ల వాతవరణ కాలుష్యాల ప్రభావ ఫలితంగా ఓజోన్ పొరకు రంధ్రం ఎక్కువ పడినట్లయితే సూర్యుడి నుంచి అతినీల లోహిత కిరణాలు నేరుగా భూమ్మీదకు ప్రసరించి మానవజాతికి, సమస్త జీవజాతులకు ప్రమాదకరంగా మారుతాయని డోన్ ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ శశి కుమార్,సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.ముఖ్యంగా ఓజోన్ పొరను నాశనం చేసె రసాయణాలు నియంత్రించాలి. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రంచాలి.ప్లాస్టిక్ నియంత్రించాలి. ఓజోన్ పొరకు హానికలిగించే వస్తువులను, రసాయనాలను వాడకుండా వాతావరణ కాలుష్యాన్ని హానికరమైన పనులు చేయకుండా ఓజోన్ పొర రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని పర్యావరణ పరిరక్షణకు - ప్రకృతి నియమాలకు కట్టుబడి ఉండాలని డోన్ ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ శశి కుమార్, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

సర్ రోనాల్డ్ రాస్ 13 మే, 1857 జన్మించారు. ఈయన వైద్యుడు, శాస్త్రవేత్త. ఇతనికి మలేరియా పారసైట్ జీవితచక్రానికి చెందిన పరిశోధనకు గాను 1902లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రధానం చేయబడింది. 1897 లో ఒక దోమ యొక్క జీర్ణశయాంతర ప్రేగులలో మలేరియా పరాన్నజీవిని ఆయన కనుగొన్నప్పుడు మలేరియా దోమల ద్వారా వ్యాపిస్తుందని ఋజువు చేసింది. ఈ వ్యాధిని ఎదుర్కనే పద్ధతికి పునాది వేసింది. అతను బహుముఖ ప్రజ్ఞాశాలి. భారతీయ వైద్య సేవలో 25 సంవత్సరాలు పనిచేశాడు. తన సేవలోనే అతను సంచలనాత్మక వైద్య ఆవిష్కరణ చేశాడు.
సర్ రోనాల్డ్ రాస్ 16 సెప్టెంబర్, 1932 స్వర్గస్తులైనారు. ఇలాంటి మహానుభావులను ఎల్లవేళల స్మరించుకుంటు వారి అడుగుజాడలలో నడవాలని డోన్ ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ శశి కుమార్, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.
ఓజోన్ పొరకు ఏర్పడిన రంధ్రం కారణంగా కలిగే నష్టాల గురించి ప్రజల్లో అవగాహణ కల్పించేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ఏర్పాటుచేసిందని డోన్ ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ శశి కుమార్, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.




# వక్ఫ్ ఆస్తులను కబ్జాల నుండి కాపాడండి.

### - మంత్రి ఫరూఖ్ కు నంద్యాల ముస్లిం జేఏసి వినతి.

నంద్యాల పట్టణంలోని డబ్రా మస్జిద్ నందు "నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ" కార్యవర్గ సమావేశం, కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాది అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎస్ఎండి అబులైస్ ,అబ్దుల్ సమద్ మరియు ట్రెజరర్ ఎస్పీ బాషా , గౌరవ సలహాదారు అతావుల్లా ఖాన్ గారు, సిపిఐ బాబా ఫక్రుద్దీన్, ఆవాజ్ బాబుల్లా, ఆల్ మెవ ఇమ్రాన్ పాషా, సలీం,జే ఐ హెచ్ అలిమ్, మీడియా సెక్రెటరీ ఉస్మాన్, జానో జాగొ మహబూబ్ బాషా, జమాల్ బాషా దర్గా పిఠాధిపతి హారూన్ బాషా, మార్కెట్ అర్షద్, కోహినూర్ మహబూబ్ బాషా, నూర్ బాషా సంఘం దస్తగిరి, స్వర్ణకారుల సంఘం ఫయాజ్, కాంట్రాక్టర్ అబ్దుల్లా, బర్గుల్ అక్బర్, సత్తార్ బాషా, మొదలగువారు పాల్గొన్నారు.

**-ఫిరోజ్ పై దాడిని ఖండించిన జేఏసి..**

ఆదివారం నాడు శోభ హెూటల్ దగ్గర ఎన్ఎండి ఫిరోజ్ గారిపై జరిగిన దాడిని నంద్యాల "ముస్లిం జేఏసీ" తీవ్రంగా ఖండిస్తూ, పోలీసులు త్వరితగతిన విచారణ జరిపి దాడికి పాల్గొన్న వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వారు అలాగే ఇటీవల కల్లుకుంట గ్రామంలో దళిత మహిళ గోవిందమ్మ పై జరిగిన మూక దాడిని మానవత్వానికి మచ్చ గా పేర్కొంటూ దాడికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని గోవిందమ్మ కు రక్షణ కనిపించాలని డిమాండ్ చేశారు. వారు న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు జనాబ్ ఫరూక్ గారిని కలిసి నంద్యాల చుట్టుపక్కల కబ్జాకు గురవుతున్న వక్ఫ్ ఆస్తులకు రక్షించాలని కోరారు. ముస్లిం ప్రజల సంక్షేమం కోసం, వక్ఫ్ ఆస్తుల నుండి కనీసం 15 ఎకరాలను కేటాయించాలని, అందులో స్కూల్, కమ్యూనిటీ హాల్, మెటర్నిటీ హాస్పిటల్ షాపింగ్ కాంప్లెక్స్, ఈద్గా, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్, మొదలైన భవిష్యత్ అభివృద్ధి పనులకు స్థల కేటాయింపు చేయాలని మంత్రి గారికి వినతి పత్రం సమర్పించారు. ఫరూక్ గారు సానుకూలంగా స్పందించి, మొదట అభివృద్ధి కార్యక్రమాలకు అనుగుణంగా వుండే వక్ఫ్ ఆస్తులను గుర్తించి, తదుపరి చర్యలకు పూనుకుంటామని హామీ ఇచ్చారు.

# తంజావూర్ లో నంద్యాల యువతి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16:



మానసిక స్థితి సరిగాలేని ఒక మహిళ తమిళనాడులోని తంజావూరు హాస్పిటల్ దగ్గర ఉన్నది. తమిళనాడు రెడ్ క్రాస్ వాళు ళ్ళ ఆమె గురించి ఏపీ రెడ్ క్రాస్ వారికి సమాచారం ఇవ్వగా, రాష్ట్ర రెడ్ క్రాస్ వారు నంద్యాల రెడ్ క్రాస్ కు ఆ మహిళ గురించి తెలిపారుఆమె నంద్యాల ప్రాంతానికి చెందినది అని వారు తెలుపుతున్నారు. ఎంక్వయిరీ చేసి వారి కుటుంబ సభ్యులకు తెలియపరచమని వారు మాకు తెలియజేయడం జరిగింది.దయచేసి ఆ మహిళ వివరాలు మీ పత్రికలో ప్రచురించమని విజ్ఞప్తి ఆ మహిళ గురించి ఎవరికైనా వివరాలు తెలిస్తే 8977750583 నెంబర్ కు కాల్ చేసి మమ్మల్ని సంప్రదించగలమని తమరు తెలియజేయగలరు. మేము వారిని అనగా ఆమె కుటుంబ సభ్యులను రాష్ట్ర రెడ్ క్రాస్ ద్వారా తమిళనాడుకు ఆ మహిళ దగ్గరకు పంపగలము ధన్యవాదాలు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు.

### -ఎస్సై ఎన్ రామ్మోహన్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 16: మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మహానంది ఎస్ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు.సోమవారం రాత్రి మహానంది మండలం గాజులపల్లె మెట్ట యందు ఎస్సై ఎన్ రామ్మోహన్ రెడ్డి ఆద్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడంతో పాటు వాహనాలకు సంబంధించి సరైన ధ్రువపత్రాలు లేని, వాహనాలు నడిపిన వారికి జరిమానాలు విధించినట్లు తెలిపారు.నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు సీటు బెల్టును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒక్కరు వాహనాలతో బయటకు వెళ్లేటప్పుడు వాహానానికి సంబంధించిన ధ్రువ పత్రాలు, లైసెన్స్, ఉండాలని, హెల్మెట్, తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.నిబంధన ఉల్లంఘించే వారికి జరిమానాలు విధిస్తున్నామన్నారు.

# ఈనెల 17 నుండి 23 వరకు భాగవత సప్తాహం.

### -సాయంత్రం భాగవతాన్ని పల్లకిలో ఊరేగింపు.

### -కార్యక్రమాన్ని ప్రారంబించనున్న జిల్లా విశ్రాంత న్యాయమూర్తి కాశీభట్ల శివప్రసాద్.

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ సెప్టెంబర్ 16:



ఆళ్ళగడ్డలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం (శ్రీఅమృతలింగేశ్వర స్వామి దేవస్థానం) నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం నందు (అమృతలింగేశ్వర స్వామి వారి దేవస్థానం, శివాలయం) పోతన మహాకవి విరచితమైన శ్రీమద్భాగవతంపై విశ్రాంత తెలుగు అధ్యాపకులు, గండపెండేర సత్కార గ్రహీత, సరసకవి, ఉపన్యాస కోకిల, డాక్టర్ వైష్ణవ వేంకట రమణ మూర్తిచే మంగళవారం నుండి సోమవారం వరకు శ్రీమద్భాగవత ప్రవచన సప్తాహం ఏర్పాటు చేసినట్లు, సాయంత్రం 5-00 గంటలకు ఆర్.టి.సి.బస్టాండ్ సమీపంలోని శ్రీ రామాలయం నుండి శివాలయంలోని వేదిక వరకు భాగవతమును పల్లకీలో ఊరేగింపుతో భజన మండళ్ళచే శోభాయాత్ర ఏర్పాటు చేసినట్లు, ఈకార్యక్రమాన్ని జిల్లా విశ్రాంత న్యాయమూర్తి శ్రీ కాశీభట్ల శివప్రసాద్ ప్రారంభించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, జిల్లా ధర్మ ప్రచార మండలి సభ్యులు టి.వి. వీరాంజనేయరావు తెలిపారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను స్థానిక భక్త సమాజంతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ ఎస్.మల్లేశ్వర రెడ్డి, అర్చకులు రాజేష్ శర్మ, భక్త సమాజం సభ్యులు జనార్ధన్, రాధాకృష్ణమూర్తి, రామనాథ రెడ్డి, పుష్పాబాయ్, లక్ష్మీ, శ్రీదేవి, ప్రసన్న, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

# దళిత మహిళపై జరిగిన దాడిని ఖండించిన జమాతే ఏ ఇస్లామి హింద్.

ఆంధ్ర ప్రగతి కర్నూలు సెప్టెంబర్ 16:




కర్నూలు జిల్లా పెద్దకడుబూరు మండలం కల్లుకుంట గ్రామంలో ఒక దళిత మహిళ పైన జరిగిన మూక దాడిని ఖండిస్తూ జమాతే ఇస్లామి హింద్ ఎమ్మిగనూరు శాఖ తరపున పరామర్శించడం జరిగింది. ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దళిత మహిళ గోవిందమ్మను కలిసి ఆమెపై జరిగిన అఘాయిత్యాన్ని విచారించారు. ఆమె తన మాటల్లో దాదాపు 300 మంది గ్రామస్తులు స్త్రీ పురుషులు కలిసి బీసీ కాలనీలోని చెట్టుకు కట్టేసి బట్టలు ఊడదీసి అర్ధ నగ్నంగా నిలబెట్టి చెప్పులతో కొట్టడం హింసించడం జరిగింది. కొంతమంది మగవాళ్ళు ఈవిడను బహిరంగంగా మానభంగం చేయమని కూడా ఉసి కొలపడం జరిగింది. దాదాపు రాత్రి 10 గంటలకు పోలీసులు వచ్చి ఆమెను కాపాడి ఆసుపత్రిలో చికిత్స కొరకు చేర్చడం జరిగింది. ఈ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ స్థానిక టౌన్ ప్రెసిడెంట్ అయినటువంటి చాందన్న మాట్లాడుతూ..అన్యాయంగా అమాయకురాలు అయినటువంటి, ఏ తప్పు ఏ నేరం చేయనటువంటి దళిత మహిళపై కుల ఉన్మాదము ఈ విధంగా దాడి చేయడం ఖండించదగ్గ విషయము. ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బాధిత మహిళకు ప్రభుత్వం తరపున భద్రత కల్పిస్తూ నష్టపరిహారాన్ని చెల్లించి సరైన న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేయడం జరిగింది. దళిత మహిళ గోవిందమ్మకు ఆమె కుటుంబ సభ్యులకు మరల ఇలాంటి దాడులు జరగా కుండగా భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సభ్య సమాజం తలదించుకునే పద్ధతిలో దళిత మహిళపై దాడులు పాల్పడుతుంటే ఆ గ్రామ ప్రజలు చూస్తూవున్నారే తప్ప విడిపించకపోవడం చాలా బాధాకరమని రాబోయే రోజుల్లో ఇలాంటి దాడులు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వాన్నిదని. ఈ పైషాచిక చర్యలు పాల్పడిన వారందరినీ కఠిన శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమెని కలిసి మరోదర్యాన్ని నింపారు నీకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐ వై ఎం పట్టణ అధ్యక్షుడు ముల్లా ఇస్మాయిల్ అమీర్ భాషా, నూరుల్లా ముక్తార్ హుస్సేన్, అలీ ఇంజనీర్ సయిపుల్ల తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రెడ్ క్రాస్ ప్రధమ చికిత్స శిక్షణ కార్యక్రమాలు

### -ప్రతి ఒక్కరూ ప్రధమ చికిత్స పై అవగాహన కలిగి ఉండాల్సిన అవశ్యకత ఎంతో ఉంది :డాక్టర్ చంద్రశేఖర్ అసోసియేట్ ప్రొఫెసర్ స్విమ్స్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్16: అత్యవసర సమయంలో అందించే ప్రథమ చికిత్సపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రెడ్ క్రాస్ సొసైటీ ప్రథమ చికిత్స శిక్షకులు డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు.
గత మూడు రోజులుగా బేతంచెర్ల శేషారెడ్డి హై స్కూల్ నందు శేష సాయి మెయిన్స్ రాజేంద్రనాథ్ మెయిన్స్ సిబ్బందికి రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగ సురేంద్ర ఆధ్వర్యం లో మూడు రోజుల నుండి జరుగుతున్న ప్రధమ చికిత్స శిక్షణ కార్యక్రమాలు నేటితో ముగిశాయి. ఈ సదస్సులో డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో కార్డియో పల్మనరీ రీససిటేషన్(సీపీఆర్) చేసే విధానాన్ని తెలుసుకోవడం వలన ప్రాణాలు నిలబెట్టవచ్చు నన్నారు. వైద్య సదుపాయం అందేలోపు ఫస్ట్ ఎయిడ్ అందించడం వలన చాలా వరకూ ప్రాణా పాయం లేకుండా చూడవచ్చునన్నారు. కార్యక్రమంలో శిక్షణకు హాజరైన వారికి అత్యవసర పరిస్థితుల్లో రక్తస్రావం జరగకుండా ఎలా




కాపాడాలి ఫ్రాక్చర్లు అయినప్పుడు ఆసుపత్రికి వెళ్లే దాకా కట్లు ఎలా కట్టాలి పేషెంట్ ని ఎలా తీసుకువెళ్లాలి అనే విషయాలను క్షుణ్ణంగా నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ రాజు నాయక్ మాట్లాడుతూ దాదాపు 30 మంది ప్రధమ చికిత్స పై శిక్షణ పొందడం జరిగిందని తెలిపారు.

